## ఉగాది మినీకథల పోటీలో కన్సొలేషన్ బహుమతి రు.75/-పొందిన కథలు

రామారావుకు పాతికేళ్ళుంటాయి. ఎం. ఏ. పాసై ఏడాది గడుస్తున్నా ఇంకా ఏ ఉద్యోగమూ దొరకలేదు. అయినా పెళ్ళి చేసుకు తీరాల్సిందే అని రామారావు తల్లి కౌసల్యాదేవి పట్టు బట్టడంతో అతనికి సరే అనక తప్పింది కాదు.

పెళ్ళిచూపులపేర రామారావు అనేక సంబంధాల్ని చూస్తున్నాడు. కాని, ఒక్క సంబంధమూ నచ్చడంలేదు.

కులం కలిసినాగోత్రం కలవకూడదని, ఆ రెండూ కుదిరినా అడిగినంత కట్నం రావడంలేదని రామారావు తల్లిదండ్రులు కొన్ని సంబంధాల్ని కాదంటే; వాళ్ళ రక్తం పంచుకు పుట్టిన తనయునిగా రామారావు కూడా ఒకచోట అమ్మాయి పళ్ళు కాస్త ఎత్తని, మరోచోట అమ్మాయి కళ్ళు కాస్త చిన్నవని, ఇంకోచోట అమ్మాయి బాగున్నా తగినంత చదువుకోలేదని సాధారణమైన వంకల్ని కూడా పెద్ద లోపాలుగా భావించి కాదన్నాడు. ఇందర్ని కాదన్న రామారావు మాత్రం గొప్ప అందగాడేమీ కాదు. కాని తనకు తాను ఏ సినిమా "హీరో"గానో ఊహించుకొని మురిసిపోతున్నాడు. అందుకే తనకు కాబోయే అర్ధాంగి 'హీరోయిన్'లా వుండాలని, 'అప్సరస'లాగో వుండాలని ఆశించడంలో తప్పులేదు. కాని అలా పెళ్ళిచూపులపేర తానెందరు అమ్మాయిల్ని ఆట వస్తువుల్ని చేసి అవమానిస్తున్నాడో ఆలోచించడం లేదు.


ఈసారి పొరుగూరిలో ఓ అమ్మాయి వుందంటే చూడడానికి వెళ్ళాడు రామారావు. అమ్మాయిని తీసుకువచ్చి ముందు కూర్చుండబెట్టారు. ఎక్స్‌రే కళ్ళతో ఎగాదిగా చూశాడు రామారావు. అమ్మాయి తెల్లగా లేకున్నా చామనచాయను మించిన కాస్త ఎరుపురంగులోనేవుంది. విశాలమైన కళ్ళు, నువ్వు పువ్వులాంటి ముక్కు. తన ఊహలకు తగ్గట్టు కాకపోయినా అమ్మాయి బాగానే వుందనిపించింది రామారావుకు. అప్పటికే చాలా సంబంధాలు చూశాడు కాబట్టి- తొణక్కుండా 'ఇంటర్వ్యూ' ప్రారంభించాడు.

"మీ పేరు ?" అడిగాడు రామారావు స్వరాన్ని సరిచేసుకుంటూ.

"జానకి !" అంది ఆ అమ్మాయి- ఒకసారి కళ్ళెత్తి చూసి తల వాల్చుకుంటూ.

'జానకి' అనగానే పేర్లు సరిగ్గా కలిశాయి కాబట్టి సంబంధం ఖాయం కావచ్చనని సంబరపడింది కౌసల్యాదేవి. పేర్లు కలుపుకొనడం ఆమెకు సరదా. అందుకే తనకు కొడుకు పుట్టగానే 'రామారావు' అని పేరు పెట్టుకుంది.

"ఎంతవరకు చదువుకున్నారు?" మళ్ళీ ప్రశ్నించాడు రామారావు.




# విధి వైపరీత్యం

మల్లెంపల్లి కృష్ణ

"బి. కాం." అని జానకి చెప్పినప్పుడు ఆమె పళ్ళు స్పష్టంగా కనిపించాయి పైవరుసలో ముందు పన్ను ఒకటి మాత్రం సగంలో విరిగినట్లు కనిపించింది రామారావుకు. అంతవరకు అమ్మాయి పరవాలేదనుకుంటున్న అతనికి మళ్ళీ ఆశాభంగమే కలిగింది. తాను జనరంజనిలో "నీ నవ్వులోన రతనాల వాన" అనే సినిమా పాట చాలాసార్లు విని వుండడం వల్లనేమో ఒక పన్ను విరిగిన ఆ అమ్మాయి పలువరుస చూసేసరికి మళ్ళీ ఆ అమ్మాయిని చూడాలనిపించ లేదు.

కౌసల్యాదేవి మాత్రం అదేమీ పట్టించుకున్నట్లు లేదు. జానకి తల్లిదండ్రులతో కట్నం కానుకల గూర్చి మాట్లాడుతోంది. వెంటనే తల్లిని దూరంగా పిలిచి రామారావు ఆ అమ్మాయి విరిగిన పన్ను గూర్చి చెప్పి తన అసంతృప్తి ప్రకటించాడు.

అమ్మాయి పన్ను ఎందుకలా సగంలో విరిగిందో కౌసల్యాదేవి ఆమె తల్లిదండ్రుల నడిగి తెలుసుకున్నది.

జానకి ఒకసారి బస్సులో వెళ్తుండగా సడన్‌గా 'బ్రేక్' ఫేలయింది. రోడ్డు మధ్యగా స్పీడులో ఎదురుగా వస్తున్న లారీనుంచి తప్పించాలన్న యత్నంలో బస్సును తీసుకువెళ్ళి డ్రైవర్ రోడ్డు పక్కనున్న చెట్టుకు పెట్టి ఆపడంతో వెనుక సీట్లో కునికిపాట్లు పడుతున్న జానకి

ప్రఖ్యాతి చెందిన!
ఖటావ్ మిల్లు వారి
★100% పాలియస్టర్ చీరలు..
★ఫుల్‌వాయిల్, ఆఫ్‌వాయిల్ చీరలు
★షర్టింగులు, గ్లాసుకో ధోవతులు
★డ్రస్ మెటీరియల్సు, 2x2 రుబియాలాన్సు
★స్కూలు యూనిఫారంలు ...వగైరాలకు
విజయ షో రూమ్
ప్రత్యేక ఖటావ్ మిల్లు వస్త్రముల షోరూమ్
ఎ.రి. హాస్పిటల్ రోడ్డు
గవర్నరుపేట విజయవాడ-2

తెలుగు పుస్తకాలు
కాశీరామేశ్వర మజిలీ కథలు రు. 15/-
గృహ వైద్యదీపిక 280 రోగాలకి రు. 10/-
కొక్కోకము (కామసూత్రాలు) రు. 10/-
అనుభవవైద్యం అన్నిరోగాలకి రు. 20/-
వర్తక మర్మాలు (చిన్న పరిశ్రమలు) రు. 15/-
టైలరింగ్ బుక్ (బొమ్మలతో) రు. 15/-
4 పుస్తకములకు పోస్టేజి ఉచితం.
ఉషా బుక్ సెంటర్,
గాంధీనగర్, తాడేపల్లిగూడెం-1 (A.P.)

అందరినీ అలరించే
"జ్యోతి చిత్ర"
చదివి ఆనందించండి!

డా॥ పి. వి. కె. రావ్, B. A.,
వైద్యవిద్వాన్, వైద్యాచార్య, సెక్స్ స్పెషలిస్ట్

వివాహము వాయిదా వేయ నవసరంలేదు. హస్త ప్రయోగం, నరముల బలహీనత, శీఘ్ర స్కలనములకు ఆయుర్వేద చికిత్స పోస్టు ద్వారా చికిత్స కలదు.
రావూస్ క్లినిక్,
టి. వి. రోడ్, తెనాలి, ఫోన్ : 700. 1010
SUVARNA

ముందుకు తూలిపడడం మూలాన ఆమె ముందు సీటుకున్న 'రాడ్' తగిలి చటుక్కున పన్ను సగంలో విరిగింది. పన్ను సగం విరిగిందన్న బాధకన్నా ప్రాణాపాయం తప్పిందన్న సంతృప్తితో యిల్లు చేరుకుంది జానకి.

అదే విషయం కౌసల్యాదేవి రామారావుకు వివరంగా చెప్పి, కట్నం కూడా బాగా వచ్చేట్టుంది కాబట్టి కాదనకని ఎంత నచ్చజెప్పినా రామారావు మాత్రం రాజీ పడలేదు. ఆ సంబంధంకూడా కుదరకుండా పోయినందుకు ఇటు కౌసల్యాదేవి నిరాశ చెందితే, అటు జానకి తల్లి దండ్రులు కూడా విచారంగా నిట్టూర్చారు.

కొంత కాలానికి హఠాత్తుగా రామారావు తండ్రి పోయాడు. సాంవత్సరికం జరిగేంతవరకూ రామారావు మరే సంబంధమూ చూడడానికి వీలుకాలేదు. పైగా కుటుంబభారం పూర్తిగా నిరుద్యోగియైన రామారావు మీదనే పడింది.

* * *

జానకి ఎం. కామ్. కూడా పూర్తిచేసి తన క్లాస్‌మేట్ అయిన రఘునాథ్ ను ప్రేమించి పెళ్ళి చేసుకుంది. ఉద్యోగాలకై వెదకులాడక భార్యాభర్తలు కలిసి "వాణీ ట్యుటోరియల్ కాలేజి" తెరిచారు. అచిరకాలంలోనే దాన్ని వృద్ధిలోకి తెచ్చారు. ఒకరివద్ద ఉద్యోగం చేయడం కన్నా తామే నలుగురికి ఉపాధి కల్పించగల్గుతున్నందుకు జానకి, రఘునాథ్‌లు ఎంతో సంతోషించారు.

ఆరోజు 'వాణీ ట్యుటోరియల్ కాలేజి'లో టైపిస్ట్‌పోస్ట్‌కై ఇంటర్వ్యూ జరుగుతోంది. రఘునాథ్ ఏదో పనిమీద ఊరెళ్ళడంతో జానకియే ఇంటర్వ్యూ తీసుకుంటోంది.

జానకి 'యం. రామారావు' అని పిలిచే సరికి, స్వింగ్‌డోర్స్ తెరుచుకొని ఒక వ్యక్తి కుంటుతూ కర్ర సాయంతో లోనికి ప్రవేశించాడు. మాసిన గడ్డంతో మానసికంగా బాగా బాధపడుతున్నట్లుంది అతని ముఖం. అతన్ని ఇదివరకెప్పుడో చూసినట్లనిపించింది. కాని గుర్తుకు రావడం లేదు. పరీక్షగా మరోసారి చూసేసరికి జానకి స్మృతిపథంలో తన మొదటి పెళ్ళి చూపులు కదలాడాయి. యాక్సిడెంట్‌లో తన పన్నొకటి సగం విరిగిన కారణాన తనను కాదన్న ఆనాటి పురుష పుంగవుడు-ఇప్పుడు తన ఎదుట టైపిస్ట్‌పోస్ట్‌కై నిల్చున్న యం. రామారావు ఒక్కడే అన్న నిర్ధారణకు వచ్చేలోపుగానే రామారావు జానకిని గుర్తుపట్టి దెబ్బతిన్న లేడిలా విలవిలలాడాడు.



## రచయిత జీవిత వివరాలు

కరీంనగరం జిల్లా సిరిసిల్ల తాలూకా కేంద్రంలో పుట్టిననేను ప్రథమంగా 1966లో కలం పట్టడం జరిగింది. కలం పట్టిన ప్రథమ దశలో కథలే వ్రాసినా అపై కవితలు విరివిగా వ్రాసి కవిగా నిలబడ్డాను. 1969 నుంచి ఆకాశవాణిద్వారా అనేక లలిత గీతాలు ప్రసారం కాగా వివిధ పత్రికల్లో పలు కవితలు ప్రచురింపబడ్డాయి. టెలివిజన్‌ద్వారా గేయ నాటికలు ప్రసారమయ్యాయి. 1970లో మొదటిసారిగా "లోకంతీరు" అన్న కథానిక ఆకాశవాణిలో ప్రసారమైంది. అపై "బంద్" అన్న మరో కథానిక "హాస్యప్రభ" మాసపత్రికలో అచ్చయింది. ఇంతవరకు నాలుగు కావ్యాలు ముద్రితాలు కాగా మరో రెండు కావ్యాలు, కథలు, ఒక నాటిక, నవల అముద్రితాలుగా వున్నాయి.

"ఉస్మానియా" నుంచి ఎం. ఏ. పట్టా పొందిన నేను ప్రస్తుతం తంతి-తపాలా ఉత్తర మండలాధికారి కార్యాలయం హైద్రాబాద్‌లో యు. డి. సి. గా పనిచేస్తున్నాను.

—వడ్డేపల్లి కృష్ణ

"కూర్చోండి!" అంది మర్యాదగా జానకి.

"ఫర్వాలేదు లెండి!" అతి కష్టంమీద పలికాడు రామారావు.

"అలా ఒంటికాలుమీద ఎంతసేపు నిలబడతారు? కూర్చోండి!" అనేసరికి కూర్చోక తప్పలేదు రామారావుకు. కాని జానకి "ఒంటికాలిమీద" అని ఒత్తి పలికినందుకు రామారావుకు ఒళ్ళుమండింది.

"మీ కాలు ఎలా విరిగింది?" ప్రశ్నించింది జానకి పరీక్షగా చూస్తూ.

"అది మీరడగాల్సిన ప్రశ్నకాదు" అన్నాడు రామారావు ఆవేశంగా.

"అఫ్‌కోర్స్! కాని మీరు ఇంటర్వ్యూకు వచ్చినప్పుడు ఏ ప్రశ్న అడిగినా సమాధానం చెప్పాలనుకుంటాను."

సమాధానం చెప్పక తప్పేట్లు లేదని. చెప్పకపోతే ఉద్యోగం రాదని గ్రహించి "లారీ యాక్సిడెంట్‌లో...." అన్నాడు మెల్లగా.

జానకి జాలిగా చూసింది. యాక్సిడెంట్‌లో తన ఒకే ఒక్క పన్ను సగం విరిగినందుకే తనను పూర్తిగా పనికిరాని పనిముట్టుగా భావించి వెళ్ళిపోయిన రామారావు ఆ తర్వాత లారీ యాక్సిడెంట్‌లో ఒక కాలునే కోల్పోయినందుకు ఆశ్చర్యపోయింది. పెళ్ళి చూపులపేర యెందరో అమ్మాయిల్ని యింటర్వ్యూ చేసిన అతన్ని యిప్పుడిలా తానే యింటర్వ్యూ తీసుకునేట్లు చేసిన విధి వైపరీత్యానికి చలించిపోయింది.

"మీకు పెళ్ళయిందా?" అంది ఆసక్తిగా జానకి.

"లేదు. బ్రతుకే భారమైన నాకిక పెళ్ళి కావాలనే ఆశకూడాలేదు." అంటుంటే రామారావు పెదవులు కంపించాయి.

"చూశారా?అనవసరపు ఊహల్లోతేలక, వధువుల్ని వస్తువుల్లా లెక్కించక ఏ అమ్మాయినైనా మెచ్చి అప్పుడే మీరు పెళ్ళాడివుంటే యీ దురవస్థ కలుగక పోయేదేమో! అయినా అంతగా నిరుత్సాహపడకండి! మళ్ళీ మీకు మంచికాలం రావచ్చునేమో!"

సమాధానంగా నిరాశగా నిట్టూర్చాడు రామారావు. జానకి అతని పరిస్థితి గ్రహించి:

"మావారిప్పుడు ఊళ్ళోలేరు. రాగానే చెప్పి ఈ ఉద్యోగం మీకే వచ్చేట్లు చూస్తాను. అదొక్కటే మీకు ఈ అంతర్జాతీయ వికలాంగుల సంవత్సరంలో నేను చేయగలిగిన సాయం" అంది సానుభూతిగా.

ఆమాటతో, విధి వైపరీత్యానికి లోలోన కుమిలిపోతున్న రామారావు కన్నుల్లో అప్రయత్నంగా కృతజ్ఞతతో కూడిన ఆనంద బాష్పాలు నిలిచాయి.

---

# జాలి

నప్పూబారి వెంకటేశ్వరరావు

ఎడమ కాలో, కుడికాలో గుర్తులేదు. (ఇది జరిగి అప్పుడే రెండు మూడు నెలల కాలం అయ్యుంటుంది) ఒక కాలి మడమ మడతపడిపోయింది- అరిపాదం పైకి, పై పాదం అడుగుకి కుంటుతూ భారంగా నడుస్తుండేది- అడుగు అడుగుకి విశ్రాంతి తీసుకున్నట్టు.

ఒకరోజు ఉదయాన మంచంమీద తను పడుకుని బద్ధకంగా, పడుతున్న వర్షాన్ని చూస్తుంటే, బయటినించి నడిచివచ్చి నిలబడ్డది. "ఎవరు? ఏం కావాలి" అని అడిగేసరికే భార్యతో ఆమె మాట్లాడుతూంది.

చిరిగిన చీర కర్రపుల్లలమీద ఆరేసినట్లుంది. బయటినుంచి లోపలికి ప్రసరించే వెలుగువల్ల ఆకృతి లీలగా అగుపిస్తోంది.

"పనిమనిషికావాలన్నారంటకదమ్మా."

సుందరి ఆ మనిషిని ఎగాదిగా చూసింది.

"మా ఇంట్లో పిల్లా జెల్లా ఎక్కువ. పనెక్కువ. నీళ్ళుతోడాలి, బట్టలుతకాలి."

ఆ మాటలంటూ ఆమె కాళ్ళకేసి చూసింది.

"చేస్తానమ్మా — ఎంతపనైనా చేయగల్ను.

రేపటి నుంచి వస్తా"నందా మనిషి పన్లోకి.

సుందరి, ఆ మనిషి వెళ్ళిపోయిన తర్వాత, తన దగ్గరి కొచ్చింది.

"విన్నారు కదా. కుంటిది, ఎంతవసతంలో వుందో, బండెడు చాకరికైనా సిద్ధపడి వస్తోంది. నాకు జాలేసింది. చేసినంతవరకే చేస్తుందిలెమ్మనుకుని వప్పుకున్నా."

సుందరిది చాలా జాలిగుండె. ఏ చిన్న కష్టానికైనా కదిలిపోతుంది.

రెండో రోజునించి పన్లోకి వచ్చింది. తల్లో పూలు పెట్టుకుంది. చీర కూడా మార్చుకుంది. రెండు చేతులకి ఒక్కో ఎర్రగాజు వున్నది.



ఆరు గంటలకి మెళకువవచ్చి చూసేసరికి తనున్నగది ఊడుస్తోంది కుంటుతూ నడుస్తూ.

వరండాలో బండెడు అంట్లు మూలుగుతున్నాయి. బట్టలు మోపెడు. సెలవ రోజు అవడంవల్ల పిల్లలు డాబా ఎక్కి కాకిగోల చేస్తున్నారు. సుందరి కాఫీ, టిఫిను చేయడంలో మునిగి వుంది. మంచంమీద నించి లేచి మొహం కడుక్కుని, పడక కుర్చీలోకి చేరి పేపరు పట్టుకున్నాడు— కాఫీ టిఫిన్లకై ఎదురుచూస్తూ. భార్యకు,